క్లుప్తంగా

సబ్ కలెక్టర్‌ను కలిసిన మార్కాపురం ఎంపీపీ



సబ్‌కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ అరుణా చెంచిరెడ్డి

మార్కాపురం రూరల్: మార్కాపురం సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనాను మార్కాపురం ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం సబ్‌కలెక్టర్‌ను సన్మానించారు.

నేడు పింఛన్‌ల పంపిణీ

బేస్తవారిపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో పెంచిన పింఛన్‌లు, కొత్తగా మంజూరైన పింఛన్‌లను శుక్రవారం పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ పార్వతి తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు నూతన పింఛన్‌లు మంజూరైన లబ్ధిదారులను తీసుకుని హాజరు కావాలని కోరారు. పింఛన్లను ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి చేతులమీదుగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

బకాయిలు నూరు శాతం వసూలు చేయాలి

కురిచేడు: మండలంలో విద్యుత్ బకాయిలు నూరు శాతం వసూలు చేయాలని విద్యుత్ ఏఈ సుబ్బారెడ్డి సిబ్బందిని ఆదేశించారు. స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆయన గురువారం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం, ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాల విద్యుత్ బకాయిలు త్వరితగతిన వసూలు చేసే విధంగా సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యుత్ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు సహకరించాలని ఆయన సూచించారు. లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు, జూనియర్ లైన్‌మెన్లు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై ప్రత్యేక సమావేశం

గిద్దలూరు రూరల్: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి రామసుబ్బయ్య ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులకు ఎన్నికల నియమావళిపై గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట్ల జాబితాల్లో తప్పులు ఉన్నా అందులో ఎటువంటి లోపాలున్నా రాజకీయ పార్టీల నుంచి సలహాలు సూచనలు స్వీకరిస్తూ వాటిని సవరించేందుకు సమావేశం దోహదపడుతుందని అధికారులు తెలిపారు. గిద్దలూరు తహసీల్దార్ డి.సీతారామయ్య, బేస్తవారిపేట తహసీల్దార్ వరకుమార్, వైఎస్సార్ సీపీ, బీజేపీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

శిలా పూజిత అక్షతల ప్యాకింగ్



అక్షతలు ప్యాకింగ్ చేస్తున్న భక్తులు

పొదిలి: అయోధ్య రామాలయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా ఉపయోగించే అక్షతలను స్థానిక అమ్మవారిశాలలో భక్తులు ప్యాకింగ్ చేస్తున్నారు. పందిటి మురళి మాట్లాడుతూ.. గత వారంలో అక్షతల నగరోత్సవ కార్యక్రమం చేపట్టామని, దానికి కొనసాగింపుగానే మహిళా భక్తులు అక్షతల ప్యాకింగ్ చేస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న వారు ఎవరైనా అక్షతల ప్యాకింగ్ కార్యక్రమంలో పాల్గొనవచ్చని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

అర్ధవీడు (కంభం): మండలంలోని మాగుటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చెంచుకాలనీలో గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జానజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్ వలి, సర్పంచ్ కేతావత్ ఈశ్వరీబాయి, ఏపీఓ కిశోర్, హౌసింగ్ ఏఈ రహంతుల్లా పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



వివరాలు నమోదు చేసుకుంటున్న ఎస్సై సైదులు

పొదిలి: పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎస్సై వెంకట సైదులు గురువారం పరిశీలించారు. బాలికల పాఠశాల, మండల పరిషత్ కార్యాలయంలోని కేంద్రాలను పరిశీలించి, ఎంఈఓ శ్రీనివాసరెడ్డిని అడిగి వివరాలు నమోదు చేసుకున్నారు. ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలు అనుగుణంగా ఉన్నాయా, ఇతరత్రా సమస్యలు ఏమైనా వచ్చే అవకాశం ఉందా అనే అంశాలపై మాట్లాడారు. కేంద్రాల పరిసరాలను పరిశీలించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రూ.3 వేల పింఛన్ ఇస్తున్న ఏకైక సీఎం జగన్

● మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ



మార్కాపురం: పింఛన్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ అరుణ, ఎంపీడీఓ చందన

మార్కాపురం టౌన్: దేశంలో 3 వేల రూపాయల పింఛను ఇస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్ మాత్రమేనని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని డ్వాక్రా బజారులో వైఎస్సార్ పింఛను కానుక ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పింఛను కానుకను దశలవారీగా రూ.3 వేలు ఇస్తానని చెప్పిన మాటను సీఎం వైఎస్ జగన్ నిలబెట్టుకున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పింఛను తీసుకోవాలంటే టెన్షన్ పడేవారని, ప్రస్తుతం అవ్వాతాతలు ఇబ్బంది పడకుండా వలంటీర్ల ద్వారా నేరుగా ఇంటికే వచ్చి పింఛను అందించేలా జగనన్న చర్యలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, కమిషనర్ రవీంద్ర, కౌన్సిలర్లు షెక్షావలి, సిరాజ్, కరీముల్లా, రామలక్ష్మమ్మ, వార్డు ఇన్‌చార్జిలు ఉత్తమ్, రోజ్ లిడియా, కోఆప్షన్ అమీరుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్

మార్కాపురం రూరల్: పేదల పక్షపాతి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మార్కాపురం ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని డ్వాక్రా బజారులో నూతన, రూ.3 వేలకు పెంచిన పింఛను పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రానున్న రోజుల్లో మరెన్నో సంక్షేమ, అభివృద్ధి పనులు చేసేందుకు సీఎం జగన్ సిద్ధంగా ఉన్నారని, మరోసారి వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తోట చందన, ఈవోఆర్‌డీ రామ్మోహన్, ఏపీఎం రమేష్, జీవరత్నం, మండలంలోని సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న జగన్

కంభం: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రభుత్వం సంక్షేమ పాలన సాగిస్తోందని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గురువారం నూతన పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తొలుత పింఛన్లు పొందిన లబ్ధిదారులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవ్వ,తాతల పింఛన్లు పెంచుకుంటూ పోతూ నేడు రూ.3వేలు అందిస్తూ వారికి అండగా నిలబడ్డారన్నారు. మండలంలో నూతనంగా మంజూరైన 112 పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ ప్రసాద్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, సర్పంచ్‌లు పల్నాటి బోడయ్య, బత్తుల తిరుపాలమ్మ (రజని), మహబూబ్ పీరా, రసూల్, నరాల నాగార్జునరెడ్డి, మడ్డు శ్రీనివాస్ యాదవ్, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, సొసైటీ చైర్మన్ ఫజుల్లారహమాన్, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, కార్యదర్శులు బ్రహ్మయ్య, సుధాకర్, నరేష్, జ్యోష్యులు పాల్గొన్నారు.



మార్కాపురంలో పింఛన్ అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ కృష్ణ



మార్కాపురం డ్వాక్రా బజారులో కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు



కంభం: నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

సమస్యలు పరిష్కరించకుంటే సమావేశాలకు రావొద్దు



ఆర్టీసీ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జెడ్పీటీసీ నాగిరెడ్డి

కురిచేడు: అధికారులెవరైనా ప్రజల సమస్యలు పరిష్కరించకుంటే సమావేశాలకు రావద్దని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ అధికారులు రెండేళ్లుగా ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. బాధ్యత కలిగిన అధికారులు మాత్రమే సమావేశాలకు రావాలని, సమావేశంలో అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని, వాటికి మరుసటి సమావేశం నాటికి పరిష్కారం తప్పక చూపాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆపరేషన్ థియేటర్, సామగ్రి ఉన్నా ఆపరేషన్లు చేసే డాక్టరు లేక ఆపరేషన్లు చేయటం లేదని, గతంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లతో పాటు పలు ఆపరేషన్లు ఇక్కడే చేశావారని, మళ్లీ ఆపరేషన్లు చేసేలా, అందుకు అవసరమైన వైద్యులను నియమించేలా తీర్మానం చేయాలన్నారు. పాఠశాలల్లోని చిన్న చిన్న సమస్యలను పాఠశాల మెయింటెనెన్స్ గ్రాంటు నుంచి వాడుకుని పరిష్కరించుకోవాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పని చేస్తే ఎలాంటి సమస్యలైనా పరిష్కరించవ్చని జెడ్పీటీసీ చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కలిగించి రాబోయే ఎన్నికల్లో అందరం కలిసి వైఎస్ జగన్‌మోహనరెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని జెడ్పీటీసీ నాగిరెడ్డి పిలుపునిచ్చారు. ఎంపీడీఓ కుసుమకుమారి, ఏఎంసీ వైస్ చైర్మన్ కండె గంగయ్య, మండల సచివాలయాల కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రాధాకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు షేక్ కాశింబీ, అన్నెం అరుణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



ఖోఖో ఆడుతున్న యువతులు



క్రికెట్ ఆడేందుకు సిద్ధంగా క్రీడాకారులు

ముండ్లమూరు: క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని ఎంపీడీఓ శంకరరావు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయన గురువారం ఆడుదాం..ఆంధ్రా ఆటల పోటీలను పరిశీలించారు. ఆయన క్రీడాకారులతో మాట్లాడుతూ గ్రామాల్లో క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తూ సచివాలయ స్థాయిలో ఐదు రకాల ఆటల పోటీలను నిర్వహిస్తోందన్నారు. ఈదర, ఉమామహేశ్వరపురం, మారెళ్ల, ముండ్లమూరు, వేముల హైస్కూళ్లలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా పీఈటీలు రాముడు, భవన్నారాయణ వ్యవహరించారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలోని మక్కా మసీదు, పీర్లచావిడి, ఒంటిద్దు బండి కాలనీ సచివాలయం పరిధిలో యువత, క్రీడాకారులు, మహిళలు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. పోటీలను మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పర్యవేక్షించారు.



ముండ్లమూరు: ఈదరలో ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు

సబ్ కలెక్టర్‌ను కలిసిన జంకె



సబ్ కలెక్టర్ రాహుల్‌ను సన్మానిస్తున్న జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి గురువారం మార్కాపురం సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా, డీఎస్పీ వీరరాఘవరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సబ్‌కలెక్టర్‌ను మొదటిసారిగా కలిసిన జంకె వెంకటరెడ్డి మార్కాపురం అభివృద్ధికి కృషిచేయాలని, తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు. ఆయన వెంట పార్టీ నాయకులు వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, పంబి వెంకటరెడ్డి, మందటి శివారెడ్డి, రామకృష్ణారెడ్డి, మందటి మహేశ్వరరెడ్డి, సాంబశివారెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు సాధించాలి



సమావేశంలో జ్యోతి వెలిగిస్తున్న జబ్బర్

గిద్దలూరు రూరల్: విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు సాధించాలని అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ జబ్బర్ అన్నారు. పట్టణంలోని విశా సుబ్బరత్నం కల్యాణ మండపంలో గురువారం బీసీ వసతి గృహం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, ప్రేరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ప్రభుత్వం బీసీ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ వారి అభివృద్ధి కోసం కృషి చేస్తోందన్నారు. ముందుగా వారు విద్యార్థుల జీవితాల్లో వెలుగులు వెదజల్లేందుకు జ్యోతి వెలిగించారు. బీసీ వసతి గృహాల సంక్షేమ అధికారులు లక్ష్మీకాంత్‌రెడ్డి, బాబూరావు, హరిప్రసాద్, ప్రభాకర్‌రావు, ప్రసాద్, మురళి, రోజా, పార్వతి, ఉపాధ్యాయులు మొర్రి పిచ్చయ్య, జయభారతి పాల్గొన్నారు.

జగనన్న శాశ్వత భూహక్కు పత్రం పంపిణీ



భూ హక్కు పత్రాన్ని పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, సర్పంచ్

మార్కాపురం రూరల్: మండలంలోని రామచంద్రాపురం గ్రామ పరిధిలో జగనన్న శాశ్వత భూహక్కు, భూ యాజమాన్య హక్కు పత్రాన్ని మార్కాపురం ఎంపీపీ పోరెడ్డి అరుణ, రామచంద్రాపురం సర్పంచ్ డి.నాదగురుబ్రహ్మం, ఎంపీడీఓ తోట చందన గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న భూహక్కు పథకానికి అర్హులైన వ్యక్తులకు పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డీ రామ్మోహన్‌రెడ్డి, ఏపీఎం రమేష్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంధ విద్యార్థులకు మనోధైర్యం కలిగించాలి



బ్రెయిలీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఈవోలు

యర్రగొండపాలెం: అంధ విద్యార్థులకు ఉపాధ్యాయులు మనో ధైర్యం కలిగించాలని ఎంఈవో పి.ఆంజనేయులు కోరారు. గురువారం ప్రపంచ బ్రెయిలీ డే సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. ఎంఈవో–2 మల్లు నాయక్, హెచ్‌ఎం వి.పిచ్చిరావు, స్పెషల్ ఎడ్యుకేటర్ షేక్ సాధిక్ పాల్గొన్నారు.

పశు వైద్యశాలను సందర్శించిన జేడీ



టీకాల పంపిణీని పరిశీలిస్తున్న డాక్టర్ బేబిరాణి

పొదిలి: స్థానిక పశు వైద్యశాలను పశు సంవర్ధక శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ బేబిరాణి గురువారం సందర్శించారు. అనంతరం గోశాలలో టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసే కార్యక్రమం ముమ్మరంగా సాగుతోందని తెలిపారు. రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. టీకాలు వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి సూచనలిచ్చారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ పి.వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటైన విద్య అందించడం జగనన్నకే సాధ్యం



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రాము

దర్శి: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించడం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యం అవుతుందని కొత్తపల్లి సర్పంచ్ బట్టు రాము అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత కార్యక్రమం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ఎస్.కిరణ్‌కుమారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాము మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌లను సక్రమంగా వినియోగించుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సీఎం విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. విద్యార్థులు చక్కగా వినయోగించుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. ఎస్ఎంసీ చైర్మన్ ఐ.వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ ఐ.సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణారావు, జనార్దన్‌రెడ్డి, ఇమ్మానియేలు, తిరుపతిరావు, కోటేశ్వరరావు, మాలకొండయ్య,రంగయ్య, సీతామహాలక్ష్మి, వి.రెడ్డి నాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులు

బేస్తవారిపేట: ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టిందని జెడ్పీటీసీ బీవీ రాజయ్య అన్నారు. గురువారం స్థానిక జెడ్పీ బాలికల హైస్కూల్లో ఏనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులతో పేద విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలబడిందన్నారు. నాడు–నేడు పథకంలో పాఠశాలల రూపురేఖలు మార్చడం, విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం విద్య, ఉచితంగా పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు పేర్కొన్నారు. అమ్మఒడి పథకంలో విద్యార్థులకు రూ.15 వేలు అందించడంతో పేద, నిరుపేద పిల్లలు బడిబాట పట్టారన్నారు. ఎంఈఓ బి.కాశయ్య, మండల ఉపాధ్యక్షులు ఖాజామీయా, హెచ్‌ఎం కర్నాటి తిరుపతిరెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ప్రసన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ, ఎంఈఓలు

చందవరంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



గ్యాస్ సామగ్రి పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

దొనకొండ: మండలంలోని చందవరంలో గురువారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి మంచి నీటి సౌకర్యం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సహాయంతో అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు. అనంతరం అర్హులైన వారికి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందజేశారు. ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఎంఈఓ ఎస్.సాంబశివరావు, ఏపీఓ టి.దేవయ్య, పంచాయతీ కార్యదర్శి శేషమ్మ, బీజేపీ నాయకులు వెంకటరామయ్య, సందు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాలు రికవరీ చేయాలి



మాట్లాడుతున్న అంబేడ్కర్

కొమరోలు: స్త్రీనిధి లోన్లను వెంటనే రికవరీ చేయాలని గిద్దలూరు ఏరియా కో ఆర్డినేటర్ అంబేడ్కర్ తెలిపారు. మండల కేంద్రం కొమరోలులోని వెలుగు కార్యాలయంలో బీఓఏలకు రివ్యూ మీటింగ్ గురువారం నిర్వహించారు. గిద్దలూరు ఏరియా కో ఆర్డినేటర్ అంబేడ్కర్ మాట్లాడుతూ ప్రతినెలా అన్ని గ్రూపు సభ్యులకు సమావేశాలు నిర్వహించి వివరాలను మొబైల్ బుక్ కీపింగ్ యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. మండలంలోని గ్రూపులన్నీ ఏ గ్రేడ్‌లో ఉండాలని తెలిపారు. గేదెల యూనిట్స్ కావాల్సిన వారు వెలుగు కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని తెలిపారు. ఏపీఎం పాండురంగప్రసాద్, లీగల్ కో ఆర్డినేటర్ గంగాధర్, సీసీలు స్వప్న, దేవదానం పాల్గొన్నారు.

జమ్మనపల్లిలో చెత్తబుట్టల పంపిణీ



చెత్త బుట్టలు అందజేస్తున్న తహసీల్దార్

మార్కాపురం రూరల్: మండలంలోని జమ్మనపల్లి గ్రామంలో చెత్త కుండీలను గురువారం తహసీల్దార్ మంజునాథరెడ్డి, ఎంపీడీఓ తోట చందన పంపిణీ చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా బుట్టల్లోనే వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం పిచ్చయ్య, స్థానికులు పాల్గొన్నారు.

రేపటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

కొమరోలు: సంక్రాంతిని పురస్కరించుకుని మండలంలోని పోసుపల్లెలో ఈ నెల 6వ తేదీ నుంచి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కృష్ణారెడ్డి తెలిపారు. 6వ తేదీలోపు ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు కామూరి రమణారెడ్డి సహకారంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, ప్రథమ బహుమతి 25,016 రూపాయలు, ద్వితీయ బహుమతి 15,016 రూపాయలు కామూరి రమణరెడ్డి అందిస్తున్నారని తెలిపారు. వివరాల కోసం 99120 78372, 80743 06402 నంబర్లను సంప్రదించాలని కోరారు.

అనాథ శవానికి అంత్యక్రియలు



శవాన్ని తీసుకెళ్తున్న నారాయణరెడ్డి

గిద్దలూరు రూరల్: పట్టణంలోని వైద్యశాలలో చికిత్స పొందుతు ఓ అనాథ మృతి చెందడంతో ఆ శవానికి గురువారం ఆర్ట్ ఆఫ్‌లివింగ్ యోగా టీచర్, సంఘ సేవకుడు బీఎస్ నారాయణరెడ్డి దగ్గర ఉండి అంత్యక్రియలు నిర్వహించారు. మృతి చెందిన వ్యక్తి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యశాలలో చికిత్స కోసం చేరాడు. అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగాటీచర్ నారాయణరెడ్డి తన మిత్రులు షబ్బీర్, దత్తాత్రేయ ఆచారి, పాస్టర్ రాజు, కోటి, గురవయ్యలు కలిసి అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు.